

మల్లారెడ్డికి మద్దతుగా బోడుప్పల్‌లో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేస్తున్న మేయర్ బుచ్చిరెడ్డి, నాయకులు



బోడుప్పల్‌లో ఇంటింటికీ ప్రచారం చేస్తూ ఓటు అభ్యర్థిస్తున్న పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి.

# మల్లారెడ్డికి మద్దతుగా జోరుగా ప్రచారం

**బోడ్పుప్పల్, అక్టోబర్28:** అభివృద్ధి చేసి చూపిన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని తిరుగులేని విజయాన్ని అందించి ప్రజలు తమ మద్దతు తెలుపాలని బోడుప్పల్ మేయర్ సామల బుచ్చిరెడ్డి కోరారు.

చామకూర మల్లారెడ్డిని ఎమ్మెల్యేగా మరోసారి అశీర్వదించి పరుగులు పెట్టిస్తున్న బోడుప్పల్ అభివృద్ధికి ఊతమివ్వాలని శనివారం నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గడిచిన మూడేండ్లలో రూ.250కోట్లపైగా నిధులతో బోడుప్పల్‌ను అభివృద్ధి పథంలో నడిపించడంలో మంత్రి మల్లారెడ్డి పాత్ర క్రియాశీలకమైందని పేర్కొన్నారు.10,11డివిజన్లలో ప్రచారం చేస్తూ ఓటర్లను ఓటు అభ్యర్థించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు సుగుణబాలయ్య, శ్రీవిద్యచక్రపాణిగౌడ్, బొమ్మక్‌బాలయ్య, డివిజన్ ఇన్‌చార్జి జగదీశ్వర్‌రెడ్డి నాయకులు చక్రపాణిగౌడ్, సంతోశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### అభివృద్ధి చేశాం..ఆశీర్వదించండి: మంద

శతాబ్దికాలం అభివృద్ధిని దశాబ్దకాలంలో చేసి చూసిన ఘనత సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని బోడుప్పల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి అన్నారు. నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చామకూర మల్లారెడ్డికి మద్దతుగా స్థానిక నాయకులతో కలిసి శనివారం 4,17వ డివిజన్లలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మంత్రి మల్లారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి కృష్ణ, నాయకులు వెంకట్‌రెడ్డి, 4వ డివిజన్ ఇన్‌చార్జి రమేశ్, 17వ డివిజన్ ఇన్‌చార్జి ప్రతాపరెడ్డి, ఉప్పలయ్య, శత్రజ్ఞ, విజయ్, శ్రీకాంత్, మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

### ఘట్‌కేసర్,పోచారం మున్సిపాలిటీల్లో..

**ఘట్‌కేసర్,అక్టోబర్28:**ఘట్‌కేసర్,పోచారం మున్సిపాలిటీల చైర్మన్లు పావనీ జంగయ్య యాదవ్, కొండల్‌రెడ్డి, బీఆర్ఎస్ అధ్యక్షులు సురేందర్ రెడ్డి,శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్లు,బూత్ కమిటీల నాయకులు,కార్యకర్తలు కలిసి శనివారం మల్లారెడ్డికి మద్దతుగా వార్డుల్లో ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. వార్డుల్లో జరిగిన అభివృద్ధిని ఓటర్లకు వివరిస్తూ, మ్యానిఫెస్టో పత్రాలను అందజేశారు.


**IN THE COURT OF THE HON'BLE II ADDL. JUNIOR CIVIL JUDGE AT: MEDCHAL**
**O.S.No. 478 of 2023**

Between:
M. Monica Reddy ...Petitioner/Plaintiff
AND
M. Sandhya Rani and others ...Respondents/Defendants

To,
1. M. Sandhya Rani, W/o: Late. M. Devender Reddy,Age: 53 years, Occ: Pvt Emp, R/o: Flat No.101, Lakshmi Subhiksha Residency,Beside Page College, Kompally, Gandimaisamma, Dundigal(M), Medchal (D), TS – 500014 ...Def No.1
2. Oriental Insurance Company Ltd.,Rep. by Regional Manager,# 6-3-871, Snehalatha Complex, 2nd floor, Green lands Road, Begumpet, Hyd, TS– 500016 ...Def No.2
3. The Tahsildar/ Mandal Revenue Officer, #86, Gandimaisamma, Dundigal (M), Medchal (D), TS– 500043 ...Def No. 3
4.All Concerned

**NOTICE**

Take notice that, the Petitioner/Plaintiff filed a Suit for Declaration vide O.S.No. 478 of 2023 against you and the same stands posted to 31-10-2023 at 10:30am., for your appearance before the Hon'ble II Addl. Junior Civil Judge at Medchal. In default of your appearance on that day, the matter will be heard ex-parte and decided accordingly.

//BY ORDER OF THE COURT//
Sd/- **K V ADVOCATES & ASSOCIATES**
**V.KARTHIK, V.VIVEK,**
Advocates,
Sangareddy District. **Cell: 9949221101**



**IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE: MEDCHAL-MALKAJGIRI DISTRICT AT:: MEDCHAL**
**O.S. No. 346 OF 2015**

**Between:-**
Rafiya Begum **...Plaintiff**
AND
Mohammed Yousuf Bee and others **...Defendants**

To
**D6. Md.Sahaba Begum** W/o Shaik Ali, Aged about: 23 years, Occ: Housewife, R/o 4-45/1, Singaipally, Near Hakimpet, Shameerpet Mandal, Medchal –Malkajgiri District.
**D7. Md. Shajaha** D/o Late Mohd. Abdul Abbas, Aged about: 21 years, Occ: Household,
**D8. Md. Sana** D/o Late Mohd. Abdul Abbas, Aged about: 19 years, Occ: Household,
**D9.Md. Saniya** D/o Late Mohd. Abdul Abbas, Aged about: 18 years, Occ: Household,
**D10.Md. Shainaz** D/o Late Mohd. Abdul Abbas, Aged about: 15 years, Occ: Household, Being minor rep. her sister, Md.Sahaba Begum (Defendant No.6)
**...Defendant No. 6 to 10**

Please take notice that the Plaintiff has filed the above suit against you for Partition and Separate possession in respect of the suit schedule property and the same is posted for your appearance on **14-11-2023**, kindly make it convenient to appear either in person or through an Advocate in the above said court at **10-30 A.M.** on the above said date, as otherwise the matter will be decided in your absence.

**// By Order of Court//**
Sd/-
**T. NARSIMHA REDDY**, Advocate
H.No.42-593/3, Plot No.1 Part, Road No.3, Green Hills Colony, Moula-ali, Hyderabad - 040 Cell: +91 **9849373312**


## గౌడవెల్లి సర్పంచ్ సురేందర్‌కు కలెక్టర్ నోటీసులు

**మేడ్చల్ రూరల్,అక్టోబర్28:** దుర్వినియోగం చేసిన గ్రామ పంచాయతీ నిధులను వెంటనే పంచాయతీ ఖాతాలో జమ చేయాలని గౌడవెల్లి గ్రామ సర్పంచ్ సురేందర్ ముదిరాజ్‌కు కలెక్టర్ గౌతమ్ నోటీసులు జారీ చేశారు. మేడ్చల్ మండలంలోని గౌడవెల్లి గ్రామ సర్పంచ్ సురేందర్ ముదిరాజ్ పంచాయతీ నిధులను దుర్వినియోగ చేశారని అదే గ్రామానికి చెందిన నరేందర్‌రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అధికారులు విచారణ చేపట్టిన విషయం తెలిసిందే. ఆ విచారణలో 2019–20, 2020–21 వ సంవత్సరాల్లో సర్పంచ్ నిబంధనలకు విరుద్ధంగా పంచాయతీ నిధులు రూ 4,19,725లు దుర్వినియోగం చేయడంతో పాటు రూ.36,49,615 అభ్యంతరకర వ్యయాలు చేసి అధికార దుర్వినియోగానికి పాల్పడినట్లు అధికారులు గుర్తించగా, ఈ విషయంపై పది రోజుల్లో సంజాయిషీ ఇవ్వాలని మూడు నెలల క్రితం సర్పంచ్‌కు కలెక్టర్ షోకాజ్ నోటీసు జారీ చేసిన విషయం విదితమే. ఆ నోటీసుకు సంజాయషీ ఇవ్వడానికి సర్పంచ్ రెండు నెలల గడువు కోరగా అందుకు అధికారులు ఒక నెల గడువు ఇచ్చారు. ఇచ్చిన నెల గడువు తీరిపోవడంతో వారం రోజుల్లో దుర్వినియోగం జరిగిన రూ. 4,19,725లను గౌడవెల్లి గ్రామ పంచాయతీ ఖాతాలో జమచేయాలని ఈ నెల 25వ తేదీన సర్పంచ్‌కు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. గడువులోపు మొత్తం జమచేయకుంటే పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని నోటీసులో తెలిపారు.

## నేడు మేడ్చల్‌లో ప్రజా ఆశీర్వాద సభ

మేడ్చల్, అక్టోబర్ 28: మేడ్చల్ పట్టణంలో ఆదివారం ప్రజా ఆశీర్వాద సభను నిర్వహిస్తున్నట్లు బీఆర్ఎస్ నేతలు తెలిపారు. మంత్రి మల్లారెడ్డి ఆధ్వర్యంలో సభ మేడ్చల్ పట్టణంలోని వివేకానంద విగ్రహం వద్ద జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఉదయం 9 గంటలకు మంత్రి మల్లారెడ్డి మేడ్చల్‌కు చేరుకొని, మేడ్చల్ మున్సిపాలిటీ కార్యాలయం నుంచి వివేకానంద విగ్రహం వరకు జరిగే ర్యాలీలో పాల్గొంటారని తెలిపారు.

## ఎఫ్‌టీఎల్‌లో అక్రమ నిర్మాణాలు కూల్చివేత

ఘట్‌కేసర్,అక్టోబర్28:ఘట్‌కేసర్ మున్సిపాలిటీ రాయికుంట చెరువు ఎఫ్‌టీఎల్‌లో చేపట్టిన అక్రమ నిర్మాణాలను ఇరిగేషన్ అధికారులు శనివారం కూల్చివేశారు.ఇక్కడి రాయికుంట చెరువు ఎఫ్‌టీఎల్ లోపల,చెరువు నాలా పై నిర్మించిన రెండు ప్రహరీలను ఇరిగేషన్ ఏఈ పరమేశ్,ఘట్‌కేసర్ కమిషనర్ ఎండీ సాబేర్ అలీలు సిబ్బందితో వెళ్లి జేసీబీతో కూల్చివేశారు.

## కాంగ్రెస్ పార్టీకి ఓటెస్తే కష్టాలు తప్పవు

బాలానగర్, అక్టోబర్ 28 : కాంగ్రెస్ పార్టీకి ఓటెస్తే కరెంట్ కష్టాలు తప్పవని ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ అన్నారు. శనివారం డివిజన్ పరిధిలోని భవానీనగర్‌లోని అమ్మవారి ఆలయంలో పూజలు నిర్వ హించి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఆయన రెండో రోజు ఇంటింటి ప్రచారాన్ని ప్రారంభించారు. భవానీనగర్, ఎల్బీనగర్, టీచర్స్‌కాలనీలలో ఇంటింటి తిరుగుతూ ప్రజలను కలిసి ఎమ్మెల్యే కృష్ణారావు చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలను కరపత్రాల ద్వారా వివరించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా సంక్షేమం కోసం చేస్తున్న కృషిని ప్రజలకు వివరించారు. దేశంలో ఎక్కడా లేని అభివృద్ధి, సంక్షేమ పథకాలను తెలంగాణలో అమలు పరచడం హర్షణీయం అన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి స్పందన

మియాపూర్ అక్టోబర్ 28 : ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ దృష్టి సారించాలని, మంచి అలవాట్లు, వ్యాయామం చేస్తూ ముందుకు సాగాలని విప్ ఆరెకపూడి గాంధీ పిలుపునిచ్చారు. కూకట్‌పల్లి డివిజన్ ఆబ్సెస్టాస్ కాలనీలో కల్వరి హాస్పటల్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని విప్ గాంధీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం వ్యాపార ధోరణితోనే కాకుండా దవాఖానలు క్షేత్రస్థాయిలో ఉచిత వైద్య సేవలను నిర్వహిస్తుండటం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో నాగేశ్వర్‌రావు, అబుల్, కృష్ణ, ఖయ్యూమ్, రఫిక్, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ హ్యాట్రిక్ ఖాయం

మియాపూర్, అక్టోబరు 28 : ప్రజల మద్దతుతో అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయాన్ని నమోదు చేస్తుందని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్ గౌడ్ పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని వెంకట పాపయ్యనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో శనివారం కార్పొరేటర్ సమావేశ మయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధికి వంద కోట్ల రూపాయలు మం జూరు చేయించి అనేక మౌలిక వసతులను కల్పించారని అన్నారు. ప్రజలంతా ఓటేసి గాంధీని గెలిపిస్తే భవిష్యత్‌లో మరిన్ని నిధులు మంజూరు చేయించి మరింత అభివృద్ధి చేస్తారని పేర్కొన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే గాంధీని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కార్పొరేటర్ కోరారు. సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ నేతలు, కాలనీ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## భారీ మెజార్టీయే లక్ష్యం కావాలి



బూత్ కమిటీ నియామకంలో పాల్గొన్న వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్ యాదవ్

**మేడ్చల్, అక్టోబర్ 28 :** బీఆర్ఎస్ గెలుపు ఖాయమని, భారీ మెజార్టీ లక్ష్యంగా పని చేయాలని బూత్ కమిటీ సభ్యులకు మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్ యాదవ్ సూచించారు. మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డులో శనివారం బూత్ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టి సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయన్నారు. మంత్రి మల్లారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి అహర్నిశలు శ్రమిస్తున్నారని, సొంత నిధులు కూడా అభివృద్ధి కోసం వెచ్చిస్తున్నారన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలను బూత్ కమిటీ సభ్యులు విస్తృతంగా ప్రచారం చేసి, బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యనారాయణ, నాయకులు విజయరావు, రమేశ్, సంతోష్, శంకర్ చింటు, సంజీవ, శ్రావణ్‌గౌడ్, యూసెఫ్, రాము తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ఏసీపీ వెంకట్ రెడ్డి, సీఐ హనుమాన్ గౌడ్

**మేడ్చల్, అక్టోబర్ 28:** ట్రాఫిక్ నిబంధనలు విధిగా పాటించాలని ట్రాఫిక్ ఏసీపీ వెంకట్ రెడ్డి ఆటో డ్రైవర్లకు సూచించారు. శనివారం ట్రాఫిక్ నిబంధనలపై మేడ్చల్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ డ్రైవర్లు ఆటోల్లో సామర్థ్యానికి మించి ప్రయాణికులను ఎక్కించుకోరాదన్నారు. మద్యం తాగి వాహనం నడపరాదన్నారు. ఎక్కడ పడితే అక్కడ పార్కింగ్ చేసి, ట్రాఫిక్‌కు ఇబ్బంది కల్గించవద్దని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు సంబంధిత పత్రాలను కల్గి ఉండాలన్నారు. నిబంధనల పాటించని వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ హనుమాన్ గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.

## రక్తదానం మహాదానం



రక్తదానం చేసిన వారికి ప్రశంసాపత్రాలను అందజేస్తున్న నిర్వాహకులు

**శామీర్‌పేట, అక్టోబర్ 28 :** రక్తదానం మహాదానమని డియర్ వన్ నియర్ వన్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కొండల్ రెడ్డి అన్నారు. తలసేమియా బాధితుల సహాయార్థం డియర్ వన్ నియర్ వన్ ఫౌండేషన ఆధ్వర్యంలో శనివారం మండల పరిధిలోని తుర్కపల్లి పంచాయతీ ఆవరణలో రక్తదాన శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షుడు గోపాల్ రెడ్డి, సభ్యులు భానుచందర్, అరవింద్, రమేశ్, బాబు, సందీప్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, మహేశ్ గౌడ్, విజయలక్ష్మి పాల్గొన్నారు.

## బోడుప్పల్ కెమిస్ట్రీ, డ్రగ్గిస్ట్(ఫార్మసీ) అధ్యక్షుడిగా కిషన్

**బోడ్పుప్పల్, అక్టోబర్28:** బోడుప్పల్ నగరపాలక సంస్థ కెమిస్ట్రీ అండ్ డ్రగ్గిస్ట్(ఫార్మసీ)అధ్యక్షులుగా రచ్చ కిషన్‌ను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జిల్లా కెమిస్ట్రీ అండ్ డ్రగ్గిస్ట్(ఫార్మసీ)అధ్యక్షులు వేణుగాపాల్ శర్మ తెలిపారు. ప్రధాన కార్యదర్శిగా మల్లారెడ్డి, కోశాధికారిగా ఉపేందర్, గౌరవాధ్యక్షులుగా రాజేందర్, మెంబర్లుగా భాస్కర్, రవికుమార్, శ్రీకాంత్‌రెడ్డి, వెంకట్, ఉపేందర్, శ్రీధర్, శ్రీనివాస్, రాజేశ్, వరుణ్, వెంకట్‌ను ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు.